వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 123
శుక్రవారం | 10 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## కుక్కలు ఇలా.. ప్రయాణం ఎలా..?



భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ బాటసారులకు చుక్కలు చూపిస్తున్నాయి. రాత్రి వేళల్లో వాహనాలను వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయి. కుక్కలు కనిపిస్తే బతుకు జీవుడా అంటూ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.
-వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి






అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారం చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లను దాఖలు చేశారు. అయితే ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్ అన్నట్లుగా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీ పడి ర్యాలీలతో హోరెత్తించారు. కనివిని ఎరుగని రీతిలో భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి ప్రత్యేకత చాటుకున్నారు. విజయోత్సవ ర్యాలీలను తలపించేలా నామినేషన్ల పర్వం కొనసాగింది. దీంతో ప్రధాన రహదారులు జన సంద్రంగా మారాయి. నామినేషన్ స్వీకరణ కేంద్రాలవద్ద భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతించారు. ర్యాలీల నేపథ్యంతో భారీ సంఖ్యలో తరలివచ్చిన జనంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. అన్ని ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు చివరి రోజు తమ నామ పత్రాలను దాఖలు చేశారు.
- వరంగల్ వాయిస్, వరంగల్





# నామినేషన్ల జోరు

## విజయోత్సవంలా సాగిన ర్యాలీలు

- ఒకరిని మించి మరొకరు జన సమీకరణ
- హోరెత్తిన పార్టీల నినాదాలు
- చివరి రోజు భారీ సంఖ్యలో నామినేషన్లు
- తూర్పులో నన్నపునేని నరేందర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- పశ్చిమలో దాస్యం వినయ్ భాస్కర్
- పరకాలలో కాళీ ప్రసాద రావు






వివరాలు 2లో..